ప్రభుత్వ పథకాల అమలులో జిల్లా విజయవంతం

మంత్రి బొత్స సత్యనారాయణ

రూ.1045 కోట్లతో జెడ్పీ బడ్జెట్ ఆమోదం

విశాలాంధ్ర-విజయనగరం : ప్రభుత్వ పథకాలతో పాటు ఏ కార్యక్రమం చేపట్టినా లోటు పాట్లను అధిగమిస్తూ విజయనగరం జిల్లా విజయవంతంగా వాటిని ముందుకు తీసుకు వెళుతోందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. క్షేత్రస్థాయిలో ఆయా పథకాల అమలులో వున్న ఇబ్బందులను రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాలకు ఇది ప్రయోజనకరంగా వుంటోందన్నారు. జిల్లాపరిషత్ సమావేశంలో శుక్రవారం పలు సమస్యలపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పార్వతీపురం జిల్లాలో ధాన్యం కొనుగోలు సమస్యలకు సంబంధించి ఇబ్బందులను రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కరించిన సందర్భంగా మంత్రి యీ విషయాలను పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో ఇటీవల తుఫాను వల్ల పాడైన, రంగుమారిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఎక్కడైనా ఒకటి రెండు చోట్ల వుంటే వాటిని వెంటనే అధికారులు పరిష్కరించాలని మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. రంగుమారిన ధాన్యం 5శాతం వరకు వుంటే అనుమతిస్తారని, అంతకుమించి అధికశాతం వచ్చినపుడు ఆయా జిల్లాల పౌరసరఫరాల సంస్థ అధికారులు జోక్యం చేసుకుని రైతులకు నష్టం జరగకుండా ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మిగ్‌జాం తుఫాను కారణంగా విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యం కొనుగోలు విషయమై చర్చ జరిగింది. యీ సందర్భంగా రెండు జిల్లాల్లో ఎంతమేరకు రైతుల వద్ద ధాన్యంకు నష్టం జరిగిందనే విషయమై మంత్రి ఆరా తీశారు. విజయనగరం జిల్లాలో 4065 మెట్రిక్ టన్నులు, మన్యం జిల్లాలో 100 నుంచి 150 టన్నుల మేరకు రంగుమారిన ధాన్యం వున్నట్టు అంచనా వేశామని ఆయా జిల్లాల వ్యవసాయ అధికారులు రామారావు, రాబర్ట్ పాల్ తెలిపారు. జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగుమారిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేనిరీతిలో పౌరసరఫరాల సంస్థ అధికారులు రైస్‌మిల్లర్లతో మాట్లాడాలని సూచించారు. విజయనగరం జిల్లాలో ఇప్పటివరకు 1.40 లక్షల టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మీనాకుమారి వివరించారు. రూ.135 కోట్ల బ్యాంకు గ్యారంటీలు సిద్ధంగా తమ వద్ద వున్నాయని చెప్పారు. సేకరించిన ధాన్యంకు రూ.98 కోట్లు చెల్లింపులు కూడా పూర్తిచేశామని తెలిపారు. ధాన్యం ఇతర జిల్లాలకు తరలించకుండా జిల్లాలోని రైస్ మిల్లులకే పంపించేలా చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల అధికారులకు మంత్రి సూచించారు. అవసరమైతే రాష్ట్ర స్థాయి అధికారులను కూడా సంప్రదించి తగు ఆదేశాలు ఇచ్చేలా మాట్లాడతామని చెప్పారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలకు గాను నష్టపరిహారం రెండు జిల్లాలకు కలిపి దాదాపు రూ.70 లక్షల వరకు వచ్చే అవకాశం వుందని, సంక్రాంతిలోగా ప్రభుత్వం ఆయా రైతులకు పరిహారం విడుదల చేస్తుందని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. విజయనగరంలో 297.97 హెక్టార్లలో పంటనష్టం జరిగిందని వ్యవసాయశాఖ జె.డి. రామారావు వివరించారు. మన్యం జిల్లాలో సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల్లోనే అధికంగా పంట నష్టం జరిగిందని ఆ జిల్లా వ్యవసాయ జె.డి. తెలిపారు. రాష్ట్రంలో గ్రామ స్థాయిలో ఎంతో పకడ్బందీ వ్యవస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

పంచాయతీ రాజ్ ఈఈ పై ఆగ్రహం

ఉపాధిహామీ కన్వర్జెన్స్ నిధులతో చేపట్టిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అదనపు అంచనా వ్యయాన్ని చెల్లించేందుకు బొబ్బిలి పంచాయతీరాజ్ ఇ.ఇ. నిరాకరిస్తున్నారని తెర్లాం ఎంపిపి ఉమాదేవి సమావేశంలో ప్రస్తావించగా, ఈ విషయంలో ఇ.ఇ. శ్రీనివాసరావు వ్యవహారశైలి పట్ల మంత్రి బొత్స ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అంచనా వ్యయం అదనంగా అవుతుందనే అంశాన్ని దృష్టిలో వుంచుకొని నిర్మాణం పూర్తిచేసిన భవనాలను అదనపు మొత్తం రూ.3.50 లక్షలు చెల్లించాలని ఇదివరకే ఆదేశాలు జారీచేసినా వాటిని పట్టించుకోకుండా పంచాయతీరాజ్ ఇ.ఇ. వ్యవహరించడంపై మంత్రి సీరియస్ అయ్యారు. ఆయనను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ విషయాన్ని పలుమార్లు ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేసినప్పటికీ అభ్యంతరాలు చెప్పడంపై జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అసంతృప్తి వ్యక్తంచేశారు. ఫించను మొత్తాలను రూ.3000 పెంచి అమలు చేస్తున్నసందర్భంగా జనవరి 3 నుంచి 8వ తేదీ వరకు అన్ని మండలాల్లో రోజుకో మండలంలో కార్యక్రమం ఏర్పాటు చేసి పండుగ వాతావరణంలో ఫించను పంపిణీ చేపట్టాలన్నారు. జనవరి 23 నుంచి 31 వరకు వై.ఎస్.ఆర్.ఆసరా కార్యక్రమం కింద ఆర్థిక సహాయం పంపిణీ వుంటుందని, దీనిని కూడా పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. ఫిబ్రవరిలో 5 నుంచి 14వ తేదీ వరకు చేయూత పథకంలో మహిళలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చేపడతామన్నారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, విజయనగరం కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, పార్వతీపురం మన్యం కలెక్టర్ నిశాంత్ కుమార్, శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య, అలజంగి జోగారావు, శంబంగి వెంకట చినప్పల నాయుడు, శాసన మండలి సభ్యులు రఘురాజు, రఘువర్మ, జెడ్పీ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న గుట్కా వ్యాపారం...!

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గుట్కా వ్యాపారం జోరుగా సాగుతుంది. కొన్ని గ్రామాలనుంచి ఖైనీ, గుట్కా వ్యాపారస్తులు ఒరిస్సా నుంచి బస్తాలు బస్తాలు నైట్ వ్యానుల్లో దించుకుని, అవి ఎక్కడో ఒక చోట స్టోరేజ్ చేసుకుని వాళ్లకు నచ్చిన విధంగా మండలంలో గ్రామాల్లో ఉన్న కిరాణా షాపులకు ఖైనీలు గుట్కాలు ప్యాకెట్లు సప్లైచేస్తూ దొడ్డు దారిన సొమ్ము చేసుకుం టున్నారని ప్రజలు అంటున్నారు. పక్క మండలం వాడాడ గ్రామం నుంచి 2, మండలంలో పెరుమాలి, పెదపాలవలసా గ్రామాల నుంచి వ్యాపారస్తులు దొడ్డు దారిన సప్లై చెస్తున్నరు అని విమర్శనలు వెల్లువెత్తుతున్నాయి ఈ మత్తు పదార్థాలు వాడటం వలన అనారోగ్యానికి గురి అయ్యి, నోటి క్యాన్సర్,గొంతు క్యాన్సర్ వచ్చి ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు ఏదో ఒక మూల కైని ,గుట్కా మత్తు పదార్థాలు అమ్మకూడదు, తినకూడదు అని ప్రచార చేస్తున్నప్పటికీ, పోలీస్ డిపార్టమెంట్ కళ్ళు కప్పి ఈ మత్తుపదార్థాలు గ్రామ దుకాణాల్లో అమ్ముతు న్నారని ప్రజలు అంటున్నారు. ఇవన్నీ తెలుస్తున్నప్పటికి పోలీస్ యంత్రాంగం నిద్దరపో తుందని ఇప్పటికీ అయిన నిద్దుర వీడి ఈ అక్రమ మాదకద్రవ్యాలు రవాణా చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులు ను ప్రజలు కోరుకుంటున్నారు.

ఐదేళ్ళు పూర్తి అవుతుంది... మద్య నిషేదం మాట ఏమైంది జగనన్నా?

ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత పావని

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నవరత్నాలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని గర్వంగా చెప్పుకుంటున్న జగనన్న అండ్ కో వారు మద్యనిషేధం హామీని ఎందుకు వదిలేశారో మహిళలకి సమాధానం చెప్పాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత పావని మండిపడ్డారు. శుక్రవారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ (డి.పి.ఇ.ఓ) సతీష్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బుగత పావని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలు నవరత్నాలలో ఒక రత్నమైన దశల వారి మద్య నిషేధాన్ని చేస్తానని ఇచ్చిన హామీని ఐదేళ్లు పూర్తి కావస్తున్నప్పటికీ అమలు చేయలేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రితో పాటు మంత్రి రోజా మహిళా మంత్రులు కూడా ఈ ఐదేళ్ల లోపు సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు పరిచిన తర్వాతనే ప్రజల వద్దకు ఓట్లు అడిగేందుకు వెళ్తామని చేసిన ఉపన్యాసాలను కూడా మరిచిపోయారని మండిపడ్డారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తక్షణమే అమలు జరపాలని పేద,మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యగా డిమాండ్ చేస్తున్నామనీ అనారు. ప్రభుత్వం వెంటనే మద్యపాన నిషేధ చర్యలు చేపట్టకపోతే వైసిపి ప్రభుత్వం ప్రచారానికి వెళ్లిన ప్రతిచోట ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యగా మహిళల్ని చైతన్యం చేసి దశలవారీ పోరాట కార్యాచరణ రూపొందిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు బాయి రమణమ్మ, సురీడమ్మ, సూర్య దేవి, చిన్న, పార్వతి తదితరులుపాల్గొన్నారు.

గడ్డి తింటూ అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర-జామి: అంగన్‌వాడీల నిరసన శుక్రవారం నాటికి 18వ రోజుకు చేరుకుంది. ఈమేరకు వీరంతా తమ ఆందోళనలో భాగంగా వినూత్న రీతిలోనిరసనలు తెలియజేస్తున్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో అంగన్‌వాడీలందరూ గడ్డి తింటూ ప్రభుత్వంపై తమ నిరసన తెలిపారు. ఇస్తున్న వేతనాలు చాలడం లేదని, తమకు గడ్డితినే పరిస్థితినుంచి కాపాడాలని కోరారు. జామి, అలమండ, భీమసింగి క్లస్టర్ యూనియన్ నేతలు బి.కనకమహాలక్ష్మి, వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మిలు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌లపై ప్రభుత్వంపరిశీలన చేయాలన్నారు. తాము ఏమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, ఈవిషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణాలో అంగన్‌వాడీలకు ఇస్తున్న వేతనం కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని హామీ ఇచ్చారని, ఆహామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నామని అన్నారు. వేతనం పెంపు ప్రకటన వచ్చే వరకు తమ ఆందోళన ఆపే ప్రసక్తే లేదన్నారు. బాలింతలు, గర్భిణీలతో పాటు చిన్నారులకు పోషకాహారం అందడం లేదని, అయినా వారంతా తమకు మద్దతు పలుకుతున్నారని ఇది మాకు ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు. అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్చంద సంస్థలతోపాటు ప్రజలు మద్దతు తెలియజేస్తున్నారన్నారు.

గజపతినగరం : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వా డీలు గడ్డి తింటూ గజపతినగరం జాతీయ రహదారి ప్రక్కన శుక్రవారం నిరసన తెలిపారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది సమస్యలు పరిష్కారం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం సుభాషిని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు, జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సూచనలుతో మండలం తెలుగుదేశం పార్టీ మెరకము డిదాం, సాతాంవలస గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు కిమిడి నాగార్జున హాజరు అయ్యారు. ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలును పంపిణీ చేసి కార్యక్రమం ప్రాదాన్యతను ప్రజలుకు వివరించారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 2024లో టిడిపి జనసేనల సంయుక్త పార్టీ అధికారంలోకి వస్తే భవిష్యత్ గ్యారంటీ లోని అన్ని వాగ్దానాలును అమలు చేయటం తో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పురోగతికి సమన్వయం తో సమిష్టిగా పనిచేయటం జరుగుతుంది అని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన జరుగుతుందని విమర్శించారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పటం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమం లో మండల దేశం పార్టీ అధ్యక్షులు టి సన్యాసినాయుడు,జనసేన పార్టీ అధ్యక్షులు రౌతు కృష్ణవేణి యువత అధ్యక్షులు చల్లా శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి కె ధనుంజయ, ఉపాధ్యక్షులు పి సన్యాసినాయుడు కృష్ణరాజు రామ్మోహన్ నాయుడు బుల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

భరణికంలో జనవాణి

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మన ఊరిలో జనవాణి కార్యక్ర మంలో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలం భరణికం గ్రామాన్ని నియోజకవర్గం ఇంచార్జ్ లోకం మాధవి సందర్శించారు. గ్రామంలో ప్రజల కు తమని తాము పరిచయం చేసుకుంటూ ప్రజాసమస్యలను వింటూ రాబోయే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో వారు గెలిచిన వెంటనే మరెన్నో బహుళజాతి సంస్థలను నెల్లిమర్ల నియోజకవర్గానికి తీసుకువచ్చి ప్రతీ ఒక్క నిరుద్యోగులకు వారి విద్యార్హతలను బట్టి వారికి తగిన జీవనోపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. త్రాగునీటి సమస్యలు మరియు డ్రైనేజీ సమస్యలు గురించి ప్రజలు ప్రస్తావిస్తూ ఉండగా ప్రతీ వాడలో ఇదే సమస్య వింటూన్నాను అసలు ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తుంది అని మండి పడ్డారు. మన జనసేన ప్రభుత్వం వచ్చాక ప్రజలందరికీ త్రాగునీటి సమస్య మరియు డ్రైనేజీ సమస్య లేకుండా పూర్తిస్థాయిలో ప్రజలందరికీ మరింత మెరుగుగా సేవలు అందించేందుకు జనసేన ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సీనియర్ సిటీజన్ల నుండి ప్రభుత్వ తీరు మరింత మెరుగుపడేలా సలహాలను తీసుకున్నారు మరియు వారు మరింత చేసి పుట్టిన జన్మభూమి రుణం తీర్చుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన మండల కార్యకర్తలు జనసేన మండల అధ్యక్షుడు జలపాల అప్పటి దొర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీని వీడి 25 కుటుంబాలు టీడీపీలోచేరిక

వైసీపీ విధానాలు నచ్చకే పార్టీని వీడుతున్నాం

విశాలాంధ్ర-రామభద్రపురం : వైసీపీ విధానాలు నచ్చకే ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని బొబ్బిలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నాయకులు ఆర్ వి ఎస్ కే కే రంగారావు అలియాస్ బేబీ నాయన అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మి ర్తి వలస, గ్రామం వైసీపీ పార్టీకి చెందిన 25 కుటుంబాలు శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ గ్రామానికి చెందిన పాచిపెంట తిరుపతిరావు, మజ్జి సత్యం, పల్లెడు జగన్నాథం, తా ట్రాసి లక్ష్మణ, అప్పి కొండ వీరమనాయుడు, రాంబారికి రవణ, సువ్వాడ శ్రీను, మజ్జి, చింతాడ శంకర రావు, కోట అప్పలనాయుడు, బోలక దోర ఎండు దొర నారాయణ దొర, గణేష, మంగళ శెట్టి సూరి, లు బేబీ నాయన , తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసి, ఆహ్వానించారు, అనంతరం బేబీ నాయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ పని అయిపోయిందని అన్నారు. అలాగే రామభద్రపురం లో కూడా వైసీపీ పార్టీ విధానాల నచ్చకే తెలుగుదేశం పార్టీ వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ తగిన గౌరవం ఇవ్వడం జరుగుతుందని, అలాగే నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా నిలబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బెవర చిన్నారావు, రామభద్రపురం 2 ఎంపీటీసీ వసంతల తిరుపతిరావు, మాజీ ఎంపీటీసీ కని మెర క, వెంకటి, కొండకెంగువ్ మాజీ సర్పంచ్ సిరిపుర పు శ్రీనివాసరావు, తారాపురం సర్పంచ్ ప్రతినిధి బేవర సీతారాం, మీర్తి వలస, తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి లక్ష్మి నాయుడు , కోట శ్రీరాము, రామభద్రపురం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, సోంపురం సర్పంచ్ చొక్కపు చిన అప్పలనాయుడు , నరసాపురం సర్పంచ్ వెంకట్ నాయుడు టిడిపి నాయకులు. పూడి రా మి నాయుడు, కనిమేరకు నాగేశ్వరరావు, డీలర్ రామారావు, మహంతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

జగనన్న విద్యాదీవెన కింద రూ.10.41 కోట్ల జమ

విశాలాంధ్ర-పార్వతీపురం: జగనన్న విద్యా దీవెన పథకం క్రింద జిల్లాలో 2022-23 త్రైమాసికానికి సంబంధించి 16,033 మంది విద్యార్థులకు రూ.10,40,93,202 కోట్లు తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని జాయింట్ కలెక్టర్ గోవిందరావు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి భీమవరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జగనన్న విద్యా దీవెన నిధులను బటన్ నొక్కి జమచేశారని చెప్పారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ,బి.సి,ఇబిసి, ముస్లిం, కాపు, క్రిస్టియన్ విద్యార్థుల చదువుకు అయ్యే పూర్తి ఖర్చు/ఫీజులు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.వర్చువల్ విధానంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన తరగతులకు చెందిన 9,534 మంది విద్యార్థులకు 6,53,56,353 రూపాయలు, షెడ్యూల్డు తెగలకు చెందిన 3,413 మంది విద్యార్థులకు 1,57,52,457 రూపాయలు, షెడ్యూల్డు కులాలకు చెందిన 2391మంది విద్యార్థులకు 1,75,97,097 రూపాయలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన 480 మంది విద్యార్థులకు 37,32,160 రూపాయలు, కాపుకులానికి చెందిన 175 మంది విద్యార్థులకు 13,46,904 రూపాయలు, ముస్లిం మైనారిటీకి చెందిన 29 మంది విద్యార్థులకు 2,21,877 రూపా యలు, క్రిస్టియన్ మైనారిటీకి చెందిన 11 మంది విద్యార్థులకు 86,354 రూపాయలు విద్యాదీవెన నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ అవుతుందన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో 4,296 మంది విద్యార్థులకు 3,04,78, 459 రూపాయలు, కురుపాం నియోజకవర్గంలో 4,229 మంది విద్యార్థులకు 2,58,82,964 రూపాయలు, పాలకొండ నియో జకవర్గం లో 4,304 మంది విద్యార్థులకు 2,70,25,335 రూపాయలు, సాలూరు నియోజకవర్గంలో 3,204 మందికి 2,04,07,444 రూపాయలు వెరసి 16,033 మంది విద్యార్థిని విద్యార్థులకు 10,40,93,202 రూపాయలు జమవుతుందని తెలిపారు. విద్యాదీవెన నమూనా చెక్కును జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ సాధికారత అధికారి ఎస్ కృష్ణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో గిరిజనశాఖమంత్రి పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర-మన్యం: మండలం డి.సిర్లాం గ్రామంలో ఈ రోజు శుక్రవారం మధ్యాహ్నం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గౌరవ గిరిజనశాఖమంత్రి పీడిక రాజన్నదొర జడ్పిటిసి సబ్యులు మామిడి శ్రీనివాసనాయుడు వైసీపీ అధ్యక్షులు శ్రీ మావుడి రంగునాయుడు పాల్గొన్నారు. అలాగే గడపగడపకు వెళ్లి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అవినీతిరహిత పరిపాలన జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాన్ని అందించాలని ముఖ్య ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గడపగడపకు వైద్య సిబ్బందిని పంపించి వివిధ రకముల వైద్య సేవలను అందిస్తారని తెలిపారు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు మన ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరు గురించి వారిని అడిగి తెలుసు కున్నారు కార్యక్రమంలో సర్పంచ్ కోటేశ్వర్ రావు ,ఎం.పి.టి.సి వాసురెడ్డి అప్పలనాయుడు మరియు వైసీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో, తహశీల్దార్, విద్యా అధికారి ఇతర మండల అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన పోలీసులకు ఎస్పీ ప్రశంసలు

విశాలాంధ్ర-కురుపాం: విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కురుపాం పోలీసుస్టేషన్ లో పనిచేస్తున్న ఎఎస్ఐ నర్సింహులు, హెడ్ కానిస్టేబుల్ నూకందొర, కానిస్టేబుల్స్ సురేష్, భద్ర రాయుడు లకు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఉత్తమ సేవా అవార్డు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఉత్తమ సేవలను అందించేవారికి ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ,ప్రతీఒక్కరూ భాద్యతగా పనిచేయాలని సూచించారు. ఎస్ షణ్ముఖరావు ,పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు.

నీ పొట్ట నిండితే సరిపోద్దా..?

మొరపెట్టుకున్న అంగన్వాడీలు

విశాలాంధ్ర-బెలగాం : పెరిగిన ధరలకు తగినట్లు మా జీతాలు పెంచాలని 18వ రోజు సమ్మెలో భాగంగా సిఐటియు పట్టణ నాయకులు బొత్స లక్ష్మి, అంగన్వాడీ ప్రాజక్టు లీడర్లు మర్రాపు అలివేలు, సాలూరు గౌరీమణిల ఆద్వర్యంలో సమ్మె శిబిరం వద్ద నిరాహార దీక్షలు చేసారు. మా సమస్యలను పరిష్కరించాలని వినూత్న రీతిలో నినాదాలు ఇస్తూ నిరశన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ కె. రాజేశ్వరి, ఎం. గౌరీ, బి. శాంతి, ధర్మవతి అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

చేతులకు సంకెళ్లు వేసుకొని వినూత్న నిరసన



విశాలాంధ్ర -పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ నాయకులు తోయక జగదీశ్వరి, జనసేన పార్టీ నాయకులు కద్రక మల్లేశ్వరరావు చేతులకు సంకెళ్లు వేసుకొని అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు ఇన్ని రోజుల నుండి సమ్మె చేస్తున్న ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు.. వీళ్ళు న్యాయమైన కోరికలు అడుగుతుంటే ఈ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దురదృష్టకరం. వైసిపి నిమ్మకు నీరెత్తినట్లు జగన్మోహన్ రెడ్డి పట్టించకపోవడం దారుణం అన్నారు. అక్కచెల్లెళ్లకు అండగా ఉంటానని ఆనాడు చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు కనీసం స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, సిపిఎం నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ పాల్గొన్నారు.

గోపాలపురం గ్రామ ప్రజలు టిడిపిలో చేరిక



విశాలాంధ్ర పార్వతీపురం రూరల్: మండలంలోగల గోపాలపురం గ్రామ ప్రజలు గురువారం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో వైసీపీలో చేరిన విషయం తెలిసిందే శుక్రవారం నాడు పార్వతీపురం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బోనెల విజయ్ చంద్ర సమక్షంలో పార్టీ ఆఫీసులో తెలుగుదేశం పార్టీలో చేరారు వివరాల్లోకెళ్తే గ్రామంలో ఉన్న యువకులు ఇలా అన్నారు మేము మా గ్రామ సమస్యలు చెప్పడం కోసం ఎమ్మెల్యే దగ్గరికి వెళ్ళామని మాపై వైయస్సార్ పార్టీ కండువాలు కప్పారని మేము వైసీపీ పార్టీలో చేరలేదని మాకు వాలంటీర్ ఉద్యోగం ఇచ్చిన తీసుకోలేదని అన్నారు టిడిపి ఇన్చార్జ్ బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ పార్వతీపురం శాసనసభ్యులు జోగారావు గోపాలపురం ఒక్క గ్రామమే కాదు ఏతెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కానీ తెలుగుదేశం పార్టీ నాయకులను కానీ టచ్ చేయలేవని మా కార్యకర్తలు చాలా బలమైన వారిని క్రమశిక్షణ కలిగిన వారిని అన్నారు

ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు జాడ ఎక్కడ?

విశాలాంధ్ర-కొమరాడ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని అయినప్పటికీ రహదారులు పనులను జరిగినప్పుడు పరిశీలించిన బాధ్యత ఇంజనీర్ అధికారులకు ఉన్నప్పటికీ మండలంలో ఉన్న ఉన్న ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు జాడ కనిపించడం లేదని మండల నాయకులు ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో మండలంలో వివిధ గిరిజన గ్రామాలకు వేసిన రహదారుల పనులు అనేక అవకతవకలు జరిగి కోట్లు రూపాయలు నిధులు దుర్వినియోగం అయినట్లు కూడా అప్పట్లో ఆరోపణలు గుప్పుమన్నాయి. మండలంలో ఐ టి డి ఎ ద్వారా నూతనంగా 16 రహదారులు మంజూరైన విషయం తెలిసినదే ఈ రహదారిలో ముమ్మరంగా జరుగుతున్నాయి. అయితే ఇప్పటికే కొన్ని రోడ్లు దాదాపు పనులు జరుగుతున్న రెండు చోట్ల ఇప్పటికే రోడ్డు పనులు పూర్తయ్యాయని ఐటిడి అధికారులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే పూర్తయిన రహదారి పనుల్లో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు. మేరవైపు పనులు చేస్తున్న సమయంలో కనీసం ఐటిడిఐ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే దీని అంతటికి కారణమని మండల గిరిజన ప్రజల నుంచి మాటలు వినిపిస్తున్నాయి. ఐటిడి అధికారులు పీసీలకే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప పనుల్లో నాణ్యతను పట్టించుకునే పరిస్థితి లేదని మండల ప్రజా ప్రతినిధుల విమర్శలను గుప్పుమంటున్నాయి. ప్రతి పని చేసిన ఐటీడీఏలో అవకతవకులు జరుగుతూ ఉంటాయని మండల ప్రజలు నోటే వినబడటం చర్చనీయంగా మారింది ఐటిడిఏ గిరిజన అభివృద్ధి కోసం కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేస్తున్న పనుల్లో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఇంజనీరింగ్ అధికారులకు అనేకమార్లు విశాలాంధ్ర ఫోన్లో చేయగా కనీసం ఐటిడి ఏ ఇంజనీరింగ్ అధికారులు ఫోన్లో కూడా ఎత్తి మాట్లాడే పరిస్థితిలో లేకపోవడం చాలా విడ్డూరం.. ఇప్పటికైనా మన్యం జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓ స్పందించి గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న రహదారు పనులపై ప్రత్యేక దృష్టిసారించి నాణ్యత పరిశీలించి తగు చర్యలు చేపట్టవలసిందిగా గిరిజన ప్రజలు కోరుతున్నారు. వేరే వైపు పనులు చేస్తున్న సమయంలో ఇంజనీరింగ్ అధికారులు లేదా వర్క్ ఇన్స్పెక్టర్లు ఉండి రోడ్డు పనులు చేయించవలసిందిగా గిరిజనులు కోరుతున్నారు.

ప్రతీ గిరిశిఖరానికీ వైసీపీ ఆద్వర్యంలో బీటి రహదారుల నిర్మాణం

ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-కురుపాం: రహదారి సౌకర్యం లేని ప్రతి గిరిశిఖర గ్రామాలకు రోడ్లు నిర్మించేందుకురాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలం లోని మరిపల్లి పంచాయతీ నాగరగూడ, జి.శివడ లో కోటకొండ గ్రామాలకు నూతన బిటి రోడ్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. దానిలో భాగంగా శుక్రవారం జి.శివడ నుండి కోటకొండ వరకు ఈ.ఐ నిధులు 4 కోట్లతో బిటి రహదారిని మరియు మరిపల్లి నుండి నాగరగూడ వరకు ఉపాధిహామీ నిధులు 60 లక్షలు రూపాయలతో నిర్మించిన బిటి రహదారులను ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ప్రారంభించారు. దాంతో ఆయా గ్రామల గిరిజన ప్రజలు ఆనందం వ్యక్తంచేసారు. ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా నాణ్యమైన రహదారి సౌకర్యం లేక ఎన్నో అవస్థలు పడ్డామని వందలాది వినతిపత్రాలు ప్రజా ప్రతినిధులు, అదికారులు కు ఇచ్చిన ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలోగిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు డిఈఈ సింహాచలం ,ఎఈ రవికుమార్ ,ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, ఎంపీటీసీలు విద్యారాణి, వైసిపి నాయకులు ఐ.గౌరీశంకర్ ,నాగేశ్వరరావు ,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పదవతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి : డిఈఓ

విశాలాంధ్ర-సీతానగరం: పదోతరగతి విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో 10వతరగతి, 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రతీవారం డిఈఓ స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడుతున్నారు. వెనుక బడిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయ సిబ్బందిని ఆదేశించారు. మార్చిలో జరగనున్న పరీక్షలకు సిద్ధంకావాలన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల 9వ తరగతి విద్యార్థులకు అందజేసిన ట్యాబులను పరిశీలించారు. ఆయనతో పాటు హెచ్ ఎం ఇల్లా ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు. అనంతరం సాంఘీకశాస్త్రం సబ్జెక్టుకు సంబంధించి నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ ను పరిశీలన జరిపి ఆయన పలు అంశాలపై మాట్లాడారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-జామి: మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో ఎం.సతీష్ తెలిపారు. ఉదయం 11గంటలకు మండల పరిషత్ సమావేశపు హాల్‌లో ఎంపిపి అధ్యక్షతన నిర్వహించే ఈసమావేశానికి జెడ్‌పిటిసితోపాటు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు. ఈమేరకు అందరికీ ఆహ్వానాలు అందజేయడం జరిగిందన్నారు.

సీతంలో ముగిసిన పెస్ట్ కంట్రోల్ మేనేజ్మెంట్ శిక్షణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో పెస్ట్ కంట్రోల్ మేనేజ్మెంట్ పై ఎన్.ఐ.పి.హెచ్.ఎమ్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విశాఖపట్నంకి చెందిన డి.కె.ఎస్. గ్రూప్ ఆఫ్ కంపెనీ నిర్వహించింది. ఈ శిక్షణా కార్యక్రమంలో సత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు 50మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కె.మల్లారెడ్డి ,డాక్టర్ పి.శక్తివేల్, కె. వినోద్ కుమార్ ,డి. ప్రకాష్ రావు విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణలో వారు విద్యార్థులకు చెదపురుగులు, బొద్దింకలు, నల్లుల నివారణ, వివిధ నియంత్రణ పద్ధతులు మరియు శానిటైజేషన్ పద్ధతులను విపులంగా వివరించారు. కార్యక్రమంలో సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు,సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిదేవమణి,సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, లెఫ్టినెంట్ మజ్జి వరలక్ష్మి,జె.ఎస్. శైలజ విద్యార్థులు పాల్గొన్నారు.

మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా రామకృష్ణ

విశాలాంధ్ర-తెర్లాం: బాడంగి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి. ఏస్ రామాక్రిష్ణ ఇన్‌చార్జ్ భాధ్యతలు నిర్వర్తిస్తూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలోలి భాగంగా బాడంగి గురుకుల పాఠశాల లో నిర్వహించిన క్రీడలను పర్యవేక్షిస్తూ పంచాయతీ కార్యదర్శులు, మరియు పీడీ లకు క్రీడల పై తగు సూచనలు జారీచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాగంగా బాడంగి మండల ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. భాస్కరావు గ్రామ సర్పంచ్ మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

ఉరి వేసుకున్న రీతిలో ప్రభుత్వానికి నిరసన తెలిపిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్ర ప్రభుత్వం రూ.16 కోట్లు పెట్టి కొన్న నాసిరకం చీరలు కట్టుకోవటానికి కూడా పనికిరానివని.. ఈ చీరలు ఉరి వేసుకోవటానికి పనికొస్తాయని ఆరోపిస్తూ అంగన్వాడీలు శుక్రవారం నిరసన తెలియజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడిరాష్ట్ర నాయకులు జే.లలిత, సిఐటియు యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు గ్రాట్యుటి ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చి మెయిన్ వర్కర్లకు ఇస్తున్న వేతనాన్ని మినీ వర్కర్లకు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని, వర్కర్లకు హెల్పర్లకు వయోపరిమితి పెంచాలని, గ్రాట్యుటి ఐదు లక్షలు ఇవ్వాలని, అంగన్వాడీలు చేస్తున్న ఉద్యోగానికి భద్రత కల్పించాలని అంగన్వాడీలకు కూడా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని, శిశు సంక్షేమ శాఖకు బడ్జెట్ ఎక్కువ కేటాయించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ చెలికాని ముత్యాలు, సిఐటియు అనుబంధం అంగన్వాడి ప్రాజెక్టు లీడర్ డి శ్యామల, డి జయలక్ష్మి, ఏఐటీయూసీ అనుబంధ సంఘ ప్రాజెక్టు లీడర్స్ వి మాణిక్యం, కే సుశీల, ఈ కార్యక్రమంలో మద్దిల సత్యనారాయణ, బోనిల శ్రీరామ్, కే వీరాశ్వమి తదితర పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద 35,205 మంది విద్యార్థులకు రూ.23.28 కోట్ల లబ్ధి

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద 35,205 మంది విద్యార్థులకు రూ.23.28 కోట్ల లబ్ది చేకూరింది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం బహిరంగ సభ నుంచి శుక్రవారం జగనన్న విద్యా దీవెన పథకం కింద జూలై, సెప్టెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి నిధులను బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. కలెక్టరేట్ వి సి హాల్ నుంచి ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ అనిత, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రామానందం, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చంద్ర శేఖర్ తదితరులు వీక్షించారు. అనంతరం లబ్దిదారులకు మెగా చెక్కును అందించారు. జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద జూలై, సెప్టెంబర్-2023 త్రైమాసికానికి సంబంధించి ఎస్ సి సంక్షేమం కింద 4363 మంది కి ఎస్ టి సంక్షేమం కింద 508 మంది విద్యార్థులకు బిసి సంక్షేమం కింద 27,461 మందికి కాపు సంక్షేమం కింద 741 మందికి ఈబిసి కింద 1898 మందికి ముస్లిం మైనారిటీ కింద 202 మందికి క్రిస్టియన్ మైనారిటీ కింద 32 మంది కి మొత్తం 35,205 మందికి 23.28 కోట్ల రూపాయలను జగనన్న విద్యా దీవెన పథకం కింద పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం లబ్దిదారుల ఖాతాలలో జమచేశారు.

గ్రామ స్థాయిలో ప్రతిభను ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యం

ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : గ్రామ స్థాయిలో ప్రతిభను ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండలం, కిల్తంపాలెం గ్రామ సచివాలయం పరిధిలోని జవహర్ నవోదయ విద్యాలయం ఆవరణలో "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమంలో భాగముగా షటిల్ బాడ్మింటన్, క్రికెట్ పోటీలను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా మొదలైన ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు మన దేశ చరిత్రలోనే గొప్ప మైలురాయి అని గుర్తు చేశారు. ఇది అందరూ పాల్గొనే ఓ గొప్ప కార్యక్రమమని, మంచి ఆరోగ్యానికి ?క్రీడలు ఎంతగానో ఉపయోగకరమని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో క్రీడలు ఎంతో అవసరమని, అందుకే గ్రామస్థాయిలో పోటీలు నిర్వహించి గ్రామాల్లోని ఆణిముత్యాలను వెతికి దేశానికి అందించే గొప్ప ఆలోచన చేసిన మన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దేశానికే ఆదర్శవంతమని వెల్లడించారు. గ్రామస్థాయి క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.కోట ఎంపీపీ సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, స్థానిక నాయకులు అప్పన్నదొర, హరి, సుంకరి బుల్లి, అప్పారావు, సన్యాసిదేముడు, వ్యాయామ ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల వినూత్న ప్రదర్శన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నెల్లిమర్లలో శుక్రవారం వినూత్న ప్రదర్శన నిర్వహించారు. మునిసిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించకుంటే చావే శరణ్యమని ఉరితాళ్లు బిగించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కారం కోరుతూ గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు.

పివిటిజిలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భరోసా : పీఓ

విశాలాంధ్ర-సీతంపేట: పీఎం జన్మాన్ పథకంలో భాగంగా పీవీటీజీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రత్యేక పథకాలు మంజూరు చేస్తాయని, అందుకు సంబం ధించిన సర్వే ఇప్పటికే ప్రారంభం అయిందని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి బిస్మితా దాస్ తెలిపారని ఐటిడిఏ పిఓ కల్పనకుమారి అన్నారు . శుక్రవారం సీతంపేట మండలంలోని అక్కన్నగూడ గ్రామంలో పీవీటీజీ ప్రజలతో సమావేశం నిర్వహించారు పీఎం జన్మన్ పథకం ద్వారా 11 రకాల పథకాలు మంజూరు చేస్తామని, అందుకు అర్హత కలిగిన వారందరూ పీవీటీజీ సర్వే చేయించుకోవాలని సూచించారు. పీవీటీజీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో కల్పనకుమారి, ఏపీవో రోసిరెడ్డి, డీడీ మంగవేణి, ఎంపీడీవో గీతాంజలి, ఇతర సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి విలువలు గురించి మాట్లాడడం సిగ్గుచేటు

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తండ్రి శవం వద్ద సంతకాల సేకరణ చేసిన జగన్ రెడ్డి రాజకీయ విలువలు గురించి మాట్లాడడం సిగ్గుచేటని జనసేన నేత గురనా అయ్యలు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యా దీవెన సభలో పవన్ కళ్యాణ్‌పై సంస్కారం లేని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రతీ సభలో పవన్ కళ్యాణ్ పెళ్లిల్లు గురించి మాట్లాడడం దౌర్భాగ్యమన్నారు. తన కుటుంబంలో చెల్లి, బాబాయి, తాత, ముత్తాతలకు జరిగిన పెళ్లిళ్ల గురించి జగన్‌రెడ్డి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన కష్టార్జితంతో పార్టీని నడుపుతూ నిస్వార్ధంగా రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డిలా ఎవరో పెట్టిన పార్టీని బలవంతంగా లాక్కోలేదన్నారు. జనసేన పార్టీ పొత్తుల గురించి జగన్‌రెడ్డికి అనవసరమన్నారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. జనసేన, టీడీపీ పొత్తును ప్రజలు ఆహ్వానిస్తున్నారన్నారు. రానున్న రాజకీయ సునామీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆనవాలు లేకుండా కొట్టుకుపోవడం ఖాయమన్నారు. ఓటమి భయంతో జగన్‌రెడ్డి సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సభాపతిగా చేసిన తమ నేత నాదెండ్ల మనోహర్ వద్ద విలువలతో కూడిన రాజకీయాలు గురించి వైకాపా నాయకులు ట్యూషన్ పెట్టించుకోవాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు ఎలాంటి గౌరవం ఇవ్వాలో ఆయన దగ్గర నేర్చుకోవాలన్నారు. జగన్ రెడ్డి అరాచకాలు, అన్యాయాలు, దుర్మార్గాలకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉద్ఘాటించారు. 2024లో జగన్‌రెడ్డిని గద్దె దించేందుకు అన్ని సామాజిక వర్గాలు రెడీగా ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన, టీడీపీ కూటమి గెలుపును అడ్డుకోవడం ఎవరి వల్లా కాదన్నారు. జగన్‌రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని హుందాగా నడుచుకోవాలని, జనసైనికుల సహనానికి పరీక్ష పెట్టవద్దని హితవుపలికారు.

వివిధ అభివృద్ధి పనులకు మేయర్ విజయలక్ష్మి శంకుస్థాపనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 7, 8,19 డివిజన్లో వివిధ అభివృద్ధి పనులకు మేయర్ విజయలక్ష్మి శంకుస్థాపనలు చేశారు. శుక్రవారం దాసన్నపేటలోని కాళీమాత ఆలయం వద్ద రహదారి నిర్మాణానికి, దక్షిణ గట్టు ప్రాంతంలో కాలువలకు, లంకాపట్నంలోని రహదారుల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో ఆయన సూచనలు సలహాలతో నగర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈరోజు 56.19 లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. గతం కన్నా నగరం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పార్కులు, ప్రధాన జంక్షన్లు వంటివి అభివృద్ధి చేస్తూనే దాహార్తిని తీర్చే విధంగా ముందస్తు ప్రణాళికలతో రోజు విడిచి రోజు తాగునీటిని పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా పేద ప్రజల ఆకలిని తీర్చేందుకు ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. 7వ డివిజన్ కార్పొరేటర్ పొంతపల్లి మాలతి మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా తమ డివిజన్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యంగా మహిళలకు ఎన్నో ఏళ్లనాటి కలగా ఉండే తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరిచినట్లు చెప్పారు. వాటర్ ట్యాంకుల నిర్మాణం ద్వారా ఇక్కడ ప్రజల కల సాకారం అయిందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం కన్నా ముందుగానే వార్డు పర్యటనలు చేపట్టిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమాలలో జోనల్ ఇన్చార్జిలు కోలగట్ల కృష్ణారావు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారు నాయుడు, స్థానిక నాయకులు పొట్నూరు శ్రీనివాసరావు, పొంతపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద ప్రాథమిక పాఠశాలను కమిషనర్ సందర్శన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని 14వ డివిజన్ స్వామి వివేకానంద ప్రాథమిక పాఠశాలను నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాముల నాయుడు శుక్రవారం సందర్శించారు. పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి అక్కడ జరుగుతున్న విద్యాబోధన, ఏర్పాటయిన సదుపాయాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి చేపట్టిన చర్యలను గూర్చి ఫ్లోర్ లీడర్ ఎస్వి విరాజేష్ దగ్గరుండి విశదపరిచారు. కొద్దిసేపు పిల్లలతో కమిషనర్ ముచ్చటించారు. ఆంగ్ల మాధ్యమంలో చిన్నారులు మాట్లాడుతుంటే చూసి మురిసిపోయారు. పిల్లలకి అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తంచేశారు. ప్రభుత్వ పాఠశాల ప్రైవేటుకు దీటుగా ఉండడం నిజంగా హర్షించ దగ్గ పరిణామం అన్నారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థులు క్రమశిక్షణతో ఉండడం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దాతల సహాయంతో శీతలీకరణ యంత్రాలు, ఇతర మౌలిక సదుపాయాలు సంపూర్ణంగా ఉండడం, అందుకు కృషిచేసిన ఫ్లోర్‌లీడర్ ఎస్ వి వి రాజేష్ ను అభినందిస్తున్నామన్నారు.

కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కరించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: కేబుల్ ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిం చాలని ఏపీ కేబుల్ ఆపరేటర్ల సంఘం ప్రతినిధులు ఏ నారాయణరావు, బి స్వామినాయుడు కోరారు. నెల్లిమర్ల పట్టణంలోని శ్రీ పూడమ్మతల్లి వనం గుడి ప్రాంగణంలో నెల్లిమర్ల, గుర్ల, డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాలకు చెందిన కేబుల్ ఆపరేటర్ల సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రజలకు సమాచారం అందించడంలో ఆపరేటర్లు చురుకైన పాత్ర పోషించారన్నారు. కోవిడ్ తరువాత ఆపరేటర్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వ నిబంధనలు, కార్పొరేట్ ఆపరేటర్ల తీరుతో అప్పులఊబిలో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారులు రీఛార్జ్ చేసుకోకపోతే తమ ఖాతాల్లోంచి నగదు ఉపసంహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లాకు చెందిన కార్పొరేట్, ప్రయివేటు ఆపరేటర్లు తీరు మార్చుకోవాలని హితవు పలికారు. సమావేశంలో సంఘ ప్రతినిధులు రాము, సురేష్, జగన్నాథం, లక్ష్మణరావు, రామదాసు పాల్గొన్నారు.

సంక్షేమం అంటే భూదందాలు కాదు ఎమ్మెల్యే గారూ..!

భీమసింగిపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే

ఎమ్మెల్యే బొత్సపై మాజీ ఎమ్మెల్యే డా. కె.నాయుడు తీవ్ర విమర్శలు

విశాలాంధ్ర-జామి: సంక్షేమం అంటే భూదందాలు, సెటిల్‌మెంట్లు, అక్రమాలు, అరాచకాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్శయ్య అనుకుంటున్నారని, అమ్ముకునే ఇసుక గానీ, తన క్వారీలకు వేసుకునే రోడ్లుగానీ సంక్షేమపథకాలు కావని గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే, గజపతినగరం టీడీపీ ఇన్‌చార్జి డా. కె.ఎ.నాయుడు ఎద్దేవా చేసారు. శుక్రవారం ఆయన మండలంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీపై భీమసింగిలోని మండల పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకాలు , అన్యాయాలు, భూ దందాలు, ఇసుక దందాలు, మద్యం కుంభకోణాలు తప్పించి ప్రజలకు కావాల్సిన పనులు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు అనేక పర్యాయాలు గ్రామాల్లో తిరిగి అది చేస్తాం, ఇది చేస్తామన్న బొత్స అప్పలనరసయ్య గెలిచాక మండలానికి వచ్చిన సందర్భాలు సింగిల్ డిజిట్ కే పరిమితం అని అన్నారు. సంక్షేమమే ప్రధానం అంటున్న ప్రభుత్వం, గత ప్రభుత్వంలో నిరుపేదలైన ఒంటరి మహిళలకు, డప్పు కళాకారులకి ఇచ్చిన పింఛన్లు తీసివేయడం సంక్షేమమా అని ప్రశ్నించారు. వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఈ రోజు డ్వాక్రా మహిళలను తీవ్రంగా మోసం చేశారని అన్నారు. ఆ రోజుల్లో చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలలో ఉన్న ప్రతీ మహిళకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతీ మహిళలకు పసుపు కుంకం అందించి ఆదుకుంటే, జగన్ రెడ్డి మహిళలు దాచుకున్న మూల ధనాన్ని కూడా లాగేసుకున్నారని ఆ హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణకు 12 కోట్లు నిధులు చంద్రబాబు గారు ఇస్తే, వాటిని కూడా పక్కదారి పట్టించారని అన్నారు. గతంలో ఆధునీకరణకు ముందుకు రావడమే కాకుండా, ఫ్యాక్టరీ అప్పులను తాను ఎమ్మెల్యే గా ఉన్నపుడు చంద్రబాబు సహకారంతో తీర్చామని అన్నారు. ఇవే కాకుండా ఫ్యాక్టరీ కార్మికులకు రైతులకు అండగా ఉంటూ చెరకుకు మద్దతు ధర కూడా కల్పించామని అన్నారు. బొత్స ఎమ్మెల్యే అయ్యాక ఫ్యాక్టరీని పూర్తిగా మూసివేసి, జీతాలు, గ్రాట్యుటీ ఇవ్వకుండా కార్మికులను రోడ్డున పడేస్తే, గత సంవత్సరం చంద్రబాబు గజపతినగరం వచ్చినప్పుడు, ఈ సమస్యలను తనతో పాటు జామిమండలతెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన దృష్టికి తీసుకువెళ్ళడం, ఆయన కార్మిక శాఖకు ఉత్తరాలు వ్రాయడం మూలంగా కార్మికుల చాలావరకు బకాయిలు తీరాయని అన్నారు. చక్కెర కర్మాగారం అభివృద్ధికి స్థానిక శాసనసభ్యునిగా ఏం చేశారో 32 మండలాల చెరకు రైతులకు సమాధానం చెప్పాలని, అప్పలనరసయ్య ఆస్తులు పెరిగితే రైతులు బాగున్నట్లు కాదని అన్నారు. బొత్స స్థానికుడు కాకపోవడం వల్లనే రైతుల కష్టాలు పట్టించుకోవడం లేదని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం లేదని అన్నారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పోలిపర్తి స్వామి నాయుడు, పార్లమెంట్ కార్యదర్శి కొత్తలి సూర్యారావు, మండల ప్రధాన కార్యదర్శి ధనియాల పైడిరాజు, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి జాగరపు వేణు,పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, యూనిట్ ఇంఛార్జి బండారు జగన్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు వెన్ను సన్యాసి నాయుడు, పార్టీ నాయకులు ముకుంద శ్రీను, రామ్మూర్తి, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 లో లెండి విద్యార్థుల ప్రతిభ

లక్ష రూపాయల క్యాష్ ప్రైజ్ తో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న విద్యార్థులు

విశాలాంధ్ర-డెంకాడ: లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ సి ఈ సి మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్ ఇంజనీరిం డిపార్ట్‌మెంట్ విద్యార్థి బృందం 23-12-2023న చత్తీష్‌గఢ్‌లోని దుర్గ్‌లోని భిలాయ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక స్మార్ట్ ఇండియా హ్యాకథా అద్భుతమైన విజయాన్ని సాధించింది, వారు విజేతలుగా నిలిచారు, వారు మొదటి బహుమతిని మరియు లక్ష రూపాయలు నగదు బహుమతిని కూడా గెలుచుకున్నారు. విద్యార్థులలో వాస్తవ-ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి, ఆవిష్కరణ మరియు సమస్య-పరిష్కార సంస్కృతిని పెంపొందించడానికి వేదికగా ప్రతి ఏటా భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అఖిల భారత విద్యామండలి నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లు ప్రైవేట్ కంపెనీల ఎన్జీవోస్ పిఎస్యు మరియు ప్రభుత్వ విభాగాల పరస్పర సహకారంతో పరిష్కరించుకోవడానికి సవాళ్లను అందజేస్తాయి, ఆచరణాత్మక సమస్య పరిష్కార విధానాలను ప్రోత్సహిస్తాయి. ఈ పోటీ లో పాల్గొనుటకు లెండి కళాశాలలో పలు విద్యార్థి బృధలు తమ పేర్లను మరియు వారి ఆవిష్కారణలను నమోదు చేసుకున్నారు. ఎస్ఐహెచ్ 23 నిర్వాహకులు ఎంపికతో పి. ధన్యశ్రీ నేతృత్వంలో, సభ్యులు వి.సాయికృష్ణ, ఎన్.శాంతి కుమారి, పి.నరసింహ, ఎస్.శ్రీను, పి.వివేక్‌లతో కూడిన బృందమును 19-12-2023 నుండి 23-12-2023 జరిగిన పోటీలకు ఎంపిక చేసారు. మెంటర్ ఎస్.సురేష్ కుమార్, డాక్టర్ ఎ.వి. పరాంకుశం, సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్-ఎస్ఐహెచ్, సంబంధిత విభాగాధిపతులు, డాక్టర్ ఎం.రాజన్ బాబు (ఈసీఈ) మరియు డాక్టర్ ఆర్.రాజేందర్ (సీఎస్ఎస్ఈ) ప్రోత్సాహంతో భిలాయ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన పోటీలో మొదటి బహుమతిని సాధించారు.

సాంప్రదాయ కాథోడ్ రే ఓసిల్లోస్కోప్ (సీఆర్ఓ) అవసరాన్ని తొలగిస్తూ స్మార్ట్ ఫోన్‌లలో సిగ్నల్ వ్యవస్థ అప్లికేషన్ కు వాడే "మినియేచర్ కాథోడ్ రే ఓసిల్లోస్కోప్, ఫంక్షన్ జనరేటర్ సు-స్మార్ట్ ఫోన్ ఓసిల్లోస్కోప్" పేరుతో బృందం అభివృద్ధి చేసి, స్మార్ట్ ఎడ్యుకేషన్, స్టూడెంట్ ఇన్నోవేషన్ యొక్క సమస్య ప్రకటన కింద ప్రదర్శించారు. అదనంగా, వారు సిగ్నల్‌లను ఉత్పత్తి చేయగల కాంపాక్ట్ ఫంక్షన్ జనరేటర్‌ను కూడా రూపొందించారు. వీరు రూపొందించిన ఈ పరికరం కొత్తదనానికి ఈ విజయం జట్టు ను వరించిందని సంస్థ ప్రిన్సిపాల్ డా వి వి రామారెడ్డి పేర్కొన్నారు. ఈ లాంటి పోటీలు సాంకేతిక నైపుణ్యాన్ని హైలైట్ చేయడమే కాకుండా, ఇంజినీరింగ్ రంగంలో వాస్తవ-ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి సహకరిస్తాయని సంస్థ వైస్ ప్రిన్సిపాల్ డా హరిబాబు తమ్మినేని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ చెప్పారు.

డి. బారామణి గ్రామానికి రోడ్డు వేసేంతవరకు పోరాటం ఆగదు

విశాలాంధ్ర-కురుపాం/గుమ్మలక్ష్మి పురం : నీలకంఠాపురం బీటీ రోడ్డు నుండి డి. బారామణి వరకు బిటి రోడ్డు వేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోలక అవినాష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మన్యం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ స్వాతంత్రయం వచ్చి 76 సంవత్సరాల పూర్తయినప్పటికీ డి.బారా మనకి రోడ్డు వెయ్యలేదని నడవడానికి కూడా సక్రమంగా లేదని అన్నారు. డి.బారామాని ఇతర 5గ్రామాలగిరిజనులు సొంతంగా డబ్బులు ఎత్తుకొని కంకర వేసి రోడ్డు బాగు చేయించుకున్నారని అయినా వైయస్సార్ పార్టీ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మందంగి రమణ గారు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ జగన్మోహన్ రెడ్డికి గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనులందరూ ఏకధాటిగా ఓట్లు వేసి గెలిపిస్తే గిరిజనులను కనీసం పట్టించుకోవడంలేదని పార్టీలపరంగా చూస్తున్నారని సమస్యలు పరిష్కారం చేయడం లేదని అన్నారు స్థానిక ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి గారు కలుగచేసుకుని కురుపాం నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాలకు అన్నింటికీ బీటీ రోడ్లు వేయించాలని డిమాండ్ చేశారు గిరిజన గ్రామాలకు అన్నిటికీ బీటీ రోడ్లు వేయకపోతే రానున్న కాలంలో గిరిజనులందరినీ కదిలించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు జనవరి 8వ తేదీన రోడ్లు వేయని గిరిజన గ్రామాలు అన్నిటిని గిరిజనులను కదిలించి గుమ్మలక్ష్మంపురం ఐటీడీఏ .డి.ఈ. ఆఫీసు వద్ద ధర్నా కార్యక్రమం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు గిరిజన సంఘం నాయకులు మాజీ ఎంపీటీసీ మందంగి అద్దమహేశ్వరరావు. బిడ్డక వెంకట్రావు, పూలక వాసు ,అంగద, వైకుంతారావు, గిరిజనులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్, తారు రోడ్డుకు శంకుస్థాపన

మంత్రి బొత్స సత్యనారాయణ చేతులమీదుగా భూమి పూజ

సచివాలయ సిబ్బంది పని తీరుపై మంత్రి అసంతృప్తి

విశాలాంధ్ర-గరివిడి : మండలంలో వెదుళ్ళవలస గ్రామంలో విద్యుత్ సబ్స్టేషన్ సుమారు రూ. 4 కోట్లు, విజయనగరం - పాలకొండ రోడ్ నుండి గరివిడి గర్భాం రోడ్ (వయా) బిళ్ళలవలస, బాగువలస, వెదుళ్ళవలస వరకు సుమారు 8.76 కోట్ల రూపాయలతో తారు రోడ్ నిర్మాణానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా శుక్రవారం సాయంత్రం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ఆ గ్రామంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో పార్టీలు కు అతీతంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, సుమారు 15 గ్రామాలకు ఇక్కడ సబ్ స్టేషన్ ఉపయోగపడుతుందని, వ్యవసాయ రైతులకు గ్రామీణ ప్రజలకు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బొత్స సత్యనారాయణ గతంలో 2007లో మంత్రిగా అయినప్పుడు ఈ గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేశానని, మరల 2014లో తారు రోడ్డు మంజూరు చేశానని అన్నారు. ఇప్పుడు ఉన్న రోడ్డు వెడల్పు చాలకపోవడంతో ఈ గ్రామాల ప్రజలు కోరిక మేరకు రోడ్డును విస్తీర్ణం చేస్తూ సుమారు రూ.8.46 కోట్లు రూపాయల తో ఇప్పుడు మంజూరు చేసామని ఆయన అన్నారు.

అధికారులు సరైన సమాచరం ఇవ్వకపోవడంతో మంత్రి బొత్స ఆగ్రహం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సచివాలయం సిబ్బంది మరియు మండల అభివృద్ధి అధికారి ,మండల వ్యవసాయ అధికారి మంత్రి సభలో అడిగిన సమాధానం సమాచారం ఇవ్వకపోవడంతో మంత్రి బోత్స మండల అభివృద్ధి అధికారి, సచివాలయ సిబ్బంది ,వ్యవసాయ అధికారి ఆగ్రహం సచివాలయం సిబ్బంది వ్యవసాయ అసిస్టెంట్ విధులకు గైహాజరవడంతో మంత్రిగ ఆగ్రహం రెండు రోజుల్లో వీరిపై జిల్లా ట్రైనింగ్ కలెక్టర్కి ఆదేశాలు నివేదికలకు తెప్పించుకోమని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో , విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ , జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ , ట్రైనీ కలెక్టర్ సహదిత్, జడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, స్థానిక ఎంపీటీసీ సభ్యులు వైస్ ఎంపీపీ గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, స్థానిక సర్పంచ్ గుడివాడ తమ్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు. గణపతిరాజు రామకృష్ణరాజు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనిసి కృష్ణం నాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు న్యాయంచేసింది చంద్రబాబే

అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుతెలిపిన మాజీఎమ్మెల్యే నాయుడు

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో అంగన్‌వాడీలకు న్యాయం చేసింది కేవలం చంద్రబాబు నాయుడు మాత్రమేనని, ఈప్రభుత్వం చేసింది ఏమీలేదని మాజీ ఎమ్మెల్యే, గజపతినగరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డా. కె.ఎ.నాయుడు అన్నారు. గత18రోజులుగా తమ డిమాండ్‌లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న జామిలోని అంగన్‌వాడీల దీక్షాశిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా అంగన్‌వాడీలు తమకు చంద్రబాబు మాత్రమే న్యాయం చేసారని, నేడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఎటువంటి లబ్ధి చేయలేదని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మాత్రమే నిలబెట్టుకోవాలని కోరుతున్నామన్నారు. అనంతరం డా. నాయుడు అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్‌వాడీలు న్యాయంగా డిమాండ్ చేస్తున్నారన్నారు. అమలు చేయలేని పరిస్థితిలో మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన జగన్‌మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక అసలు రూపం బైటపెట్టారన్నారు. అంగన్‌వాడీలకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా నిరసన చేస్తున్న అంగన్‌వాడీలకు జ్యూస్‌ను అందించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శులు దనియాల పైడిరాజు, వర్రి రమణ, పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు కొత్తలి సూర్యారావు, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు వేమలి చైతన్యబాబు, తెలుగు యువత నేత బండారు జగన్నాథం, మండలంలోని సీనియర్ నేతలు ముకుంద శ్రీను, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జన్ మాన్ సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : పిఎం జన్ మాన్ సర్వే వేగంగా పూర్తి చేయాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ ఆదేశించారు. పిఎం జన్ మాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివాసి గిరిజనులకు గృహ నిర్మాణంపై శుక్ర వారం గృహ నిర్మాణ సంస్థ అధికారులతో ఐటిడిఎ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మలక్ష్మిపురం, కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ, పార్వతీపురం, మక్కువ, సాలూరు, పాచిపెంట, గరుగుబిల్లి, బలిజిపేట మండలాల్లో ఆదివాసి గిరిజనుల (పివిటిజి)ను పూర్తి స్థాయిలో సర్వే చేసి అర్హులై, గృహాలు లేని అందరి జాబితా తయారు చేయాలని అన్నారు. అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారు తప్పిపోరాదని చెప్పారు. జన్ మాన్ కార్యక్రమం క్రింద అందరికీ గృహాలు మంజూరు చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ డిఇలు ప్రసాద్, సోమేశ్వర రావు, సహాయ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే ఆడుదాం ఆంధ్ర : కమిషనర్ శ్రీరాములునాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాములనాయుడు, ఫ్లోర్‌లీడర్ ఎస్‌వివి రాజేష్ అన్నారు. ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు 14వ డివిజన్ 17 వ సచివాలయ పరిధిలో ఆనందోత్సాహాల నడుమ క్రీడా పోటీలు జరిగాయి. బ్యాడ్మింటన్, వాలీబాల్ క్రీడా పోటీల్లో యువకులు తమ క్రీడా ప్రతిభను చాటారు. ఆయా క్రీడలను ముందుగా కమిషనర్ శ్రీరాములనాయుడు, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీ రాముల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. నగరంలో ఇందుకోసం క్రీడా ప్రాంగణాలను ముందుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. సచివాలయాల పరిధిలో ఇప్పటికే నమోదైన క్రీడాకారులతో ఐదు అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. సచివాలయ పరిధిలో గెలుపొందిన విజేతలు మండల స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అక్కడ నుండి జిల్లా స్థాయికి ఎంపిక చేసి పోటీలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి నైపుణ్యవంతమైన క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఆడదాం ఇంద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాలీబాల్, క్రికెట్, బ్యాట్మింటన్, కబడ్డీ, ఖో ఖో వంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ డివిజన్ పరిధిలో ఉన్న క్రీడా ప్రాంగణాన్ని మరింత మెరుగుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. తమ సచివాలయ పరిధిలో యువకులు ఉత్సాహవంతంగా క్రీడల్లో పాల్గొని క్రీడా ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వైసీపీ నాయకులు, మహిళలు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

నేడు రూరల్ ఫీడరు పరిధి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఈఈ జి.సురేష్ బాబు

విద్యుత్ పోల్స్ కి ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు పనులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలంలోని విద్యుత్ రూరల్ ఫీడర్ పరిధిలో గల భవానీనగర్, కొత్తరోడ్, భర్తాపురం, మరుపల్లి, జెడ్.కుమరాం, దారపర్తి, కాపు సోంపురం గ్రామాల్లో 11కేవీ విద్యుత్ లైన్లను ఆనుకుని ఉన్న చెట్లు కొమ్మల తొలగింపు పనుల నిమిత్తం శనివారం (30-12-2023) ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ డివిజన్ విజయనగరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఇందులో పేర్కొన్నారు.

నిరుపేదలకు ఆర్యవైశ్యసంఘం అన్నదానం

విశాలాంధ్ర-జామి: నిరుపేదలకు, కాలితో అలమటిస్తున్న అన్నార్థులకు ప్రతీ శుక్రవారం మధ్యాహ్నం ఆర్యవైశ్య సంఘం పేరున అన్నదానం చేస్తున్నారు. అందులో భాగంగా ఈవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ వ్యాపార వేత్త, ఆర్యవైశ్యసంఘం పెద్ద యిండుపూరి సుబ్బరాజు తన మిత్ర బృందంతో కలిపి ఈ అన్నదాన కార్యక్రమాన్ని రూపొందించారు. ఈకార్యక్రమం ప్రారంభించి ఆరు నెలలు కావడంతో పలువురు ఆర్యవైశ్య పెద్దలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ కార్యదర్శి విజ్జపు సంతోష్, కోశాధికారి ఐవై. సతీష్, కె.సుబ్రహ్మణ్యం,పి.గన్నబాబు, గుప్తా పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పార్వతీపురం మున్సిపల్ కార్మికుల నాల్గవ రోజు సమ్మెలో భాగంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం సమ్మె శిబిరం వద్ద ఉరితాళ్ళు మెడలకు బిగించుకొని వినూత్నంగా నినాదాలు ఇచ్చి నిరశన తెలిపారు. ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఆప్కాస్ విధాన కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, ఇంజనీరింగ్ వర్కర్స్ అందరికీ హెల్త్ అలవెన్స్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సింహాచలం, పడాల గాంధీ, మామిడి శివ, బంగారు రాజేషు, గుంట్రెడ్డి గంగయ్య, నాగవంశం మల్లేసు, బంగారు రవి, వరదరాజు, నిర్మల ఇప్పలమ్మ, పాపులమ్మ పడాల సంతు, వెంకన్న, సాయి, రవి, సత్తిరాజు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు,

మొద్దు నిద్ర వీడండి : పిఆర్టీయు



విశాలాంధ్ర-బెలగాం : గత పది రోజుల నుండీ సర్వ శిక్షా అభియాన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల శిబిరాన్ని శుక్రవారం పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలు గడిచిన విద్యాశాఖలో పనిచేసే సమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విద్యా కార్యక్రమాలు నిర్వహించడంలో ఎస్-ఎస్ఎ ఉద్యోగులు కీలక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కష్టజీవుల సమస్యలను పట్టించుకోవడం లేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎస్ఎస్ఎ ఉద్యోగులు ధైర్యంగా, ఐక్యంగా పోరాడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించకుండా కార్మికుల సమస్యలను త్వరితిగతిన పరిష్కరించి సమ్మె విరమింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమగ్ర సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు.

చేపల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



విశాలాంధ్ర-పార్వతీపురం: చేపల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య అన్నారు. ఏపీ ఇరిగేషన్ లైవ్ హుడ్ ఇంప్లిమెంటేషన్ ప్రాజెక్ట్ (ఎపిఐఎల్ఐపి) చేపల పెంపకంలో నాణ్యమైన యాజమా న్య పద్ధతులు, చేపల విక్రయంలో మెళుకువలపై శిక్షణా కార్యక్రమాన్ని పార్వతీపురం ఐటిడిఎ గిరిభవన్ హాల్ లో శుక్రవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల, జీవనోపాధి మెరుగుదల ప్రాజెక్ట్‌కింద మన్యం జిల్లాలో వరల్డ్ బ్యాంక్ ప్రాజెక్టు క్రింద గరుగుబిల్లి మండలంలో ఉల్లిభద్ర గ్రామానికి చెందిన తామర ట్యాంక్, దళాయివలస గ్రామానికి చెందిన కొంకమయ్య ట్యాంక్, హిక్కింవలస గ్రామానికి చెందిన జగన్నాథ పట్నాయక్ ట్యాంక్, బలిజిపేట మండలంలో అరసాడ గ్రామానికి చెందిన జంగమ్మ నాయుడు ట్యాంక్, అజ్జాడ గ్రామానికి చెందిన సూరపు ట్యాంక్ లు ఎంపికయ్యాయన్నారు. ఐదు ట్యాంకుల్లో గత నెల 21న 1,11,800 ఫింగర్లింగ్స్ చేప పిల్లలను సరఫరా చేయడమైందని, ఈ పథకం ద్వారా చెరువులకు చెందిన మత్స్యకార సంఘాలకు 75% సబ్సిడీతో వలలు, ఐస్ బాక్సులు, మొబైల్ ఫిష్ వెండింగ్ యూనిట్స్ కోసం ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందన్నారు. జిల్లాలో 70 ఫిష్ ఆంధ్రషాప్ లు బిజినెస్ ఆపరేషన్ జరుగుతున్నాయనిన్నారు. కార్యక్రమంలో 20 మందికి కిసాన్ క్రెడిట్ కార్డులు స్థానిక మత్స్యకారులకు జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార ప్రెసిడెంట్ దాసరి.లక్ష్మణరావు, మురళీకృష్ణ, ఎపిడి మెప్మా పి.విజయ్ కుమార్, ఎన్జీఓ కోఆర్డినేటర్ వేణుగోపాల్, ఫిష్ ఆంధ్ర లబ్ధిదారులు పాల్గొన్నారు.

బొమ్మినాయిని కుటుంబాన్ని టీడీపీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగమ్మపేట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, క్లస్టర్ ఇంచార్జి బొమ్మినాయిని లక్ష్మణరావు తల్లి చిన్నమ్మి గురువారం రాత్రి మరణించారన్న సంగతి తెలుసుకున్న టీడీపీ శ్రేణులు శుక్రవారం పరామర్శ చేశారు. టీడీపి నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు,మండలంలోని టీడీపీ నాయకులు ,కార్యకర్తలు వెళ్లి లక్ష్మణరావును పరామర్శించి ఓదార్చారు.

వ్యక్తులుకాదు -టీడీపీ పార్టీ ముఖ్యం

సిఎంగా చంద్రబాబునాయుడు గెలిపించడమే తమలక్ష్యం

టిడిపిఇంచార్జి తీరును మార్చుకోవాలి

పార్టీకార్యాలయం మార్పును విరమించుకోవాలి

విశాలాంధ్ర,పార్వతీపురం/పార్వతీపురం రూరల్: తెలుగుదేశం పార్టీనీ గెలిపించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును తమ ముందున్న లక్ష్యమని, నియోజక వర్గంలో ఇంచార్జి విజయ్ చంద్ర తీరు నచ్చకపోయిన వ్యక్తులు ముఖ్యం కాదని తమకు పార్టీ ముఖ్యమని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ముక్త కంఠంతో తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్రఅధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ పార్టీకార్యాలయం ఆవరణలో జగదీష్ అధ్యక్షతన టీడీపీ నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సమావేశంలో జగదీష్ మాట్లాడుతూ తన 30ఏళ్ల రాజకీయ చరిత్రలో ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులు ఎన్నడూ చూడలేదని తెలిపారు. కొంతమంది వ్యక్తుల స్వార్థప్రయోజనాల కోసం ఇంచార్జి విజయ్ చంద్ర నియోజకవర్గంలోని అందరినీ సమన్వయం చేసుకొని వెళ్లడం లేదన్నారు.ఆయనను టీడీపీ అధినేత చంద్రబాబు ఇంచార్జిగా నియమించిన సమయంలో అంతా కలిసికట్టుగా నర్సిపురం తన ఆధ్వర్యంలో వెళ్లి ఘనస్వాగతం పలికామని, నేడు ఆయన అనుసరిస్తున్న విధానాలతో 20మందిని ఆయన పార్టీ నుండి తొలగించిన తీరును వివరించారు. అందరూ కలిసికట్టుగా ఉండి పనిచేయాలన్నది తన అభిమతంకాగా ఆయన తీరు మాత్రం బిన్నంగా ఉందని తెలిపారు.బొబ్బిలి,కురుపాం, సాలూరు, పాలకొండ, విజయనగరంలో వేరేగా లేని పార్టీ కార్యలయం అవసరం పార్వతీపురంలో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అక్కడ అధిష్టాన అదేశాలు లేవా అని ఆయనతో పాటు అంతా ప్రశ్నించారు. టీడీపి నియోజకవర్గ ఇంచార్జి తీరును మార్చుకోవాలని, ఆయన ప్రారంభం చేసిన టీడీపీ పార్టీ కార్యాలయం వద్దని వచ్చిన వారంతా నినాదాలు చేశారు.టీడీపి అదినేత చంద్రబాబు, యువగళం ద్వారా పెద్ద ఎత్తున పాదయాత్రచేసి పార్టీ బలోపేతం చేసిన టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్, సైకో జగన్ తీరును ఎప్పటికపుడు ప్రశ్నిస్తూ అయనను దించాలని పిలుపు నిస్తున్న జనసేన అదినేత పవన్ కళ్యాణ్ ల అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.రానున్న సాదారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఇంచార్జి తీరుపై కొత్తగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయంపై చాలా మంది వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో పార్టీ పరిశీలకులు గోవిందరాజులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, అరకు పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడు బూరాడ రవి,పట్టణ అధ్యక్షుడు రవికుమార్, సీతానగరం మండల అధ్యక్షుడు కొల్లి తిరుపతిరావు,పార్వతీపురం మాజీ అధ్యక్షుడు దొగ్గ మోహన్, టీడీపి నాయకులు వాడాడ రాము, చుక్క జయ ప్రకాష్,మామిడి సాయి, మీసాల మనోహర్ నాయుడు, కోలా బాబు, బడే గౌరునాయుడు, జాగాన రవి,ప్రదీప్,పాలకొండ రాజశేఖర్, గొంగాడ రామ్మూర్తి, రామినాయుడు, మజ్జి అప్పారావు తదితరులతో పాటు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర- రేగిడి : రేగిడి ఆమదాలవలస మండలం ఉంగరాడ మెట్ట జూట్ ఫ్యాక్టరీ వద్ద శ్రీ విజయ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నాడు నిర్వహించినట్లు శ్రీ విజయ హాస్పిటల్ ఎం,డి, దూబ పద్మావతి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో గుండెకి సంబంధించిన ఈసీజీ, హెచ్ బి,షుగరు పరీక్షలు, బిపి, జీరో నుండి 14 సంవత్సరాల పిల్లలకు హెచ్ బీ, పరీక్షలు, మరికొన్ని పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేస్తామని, ఈ అవకాశాన్ని ఉంగరాడ మెట్ట మరియు పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని, శ్రీ విజయ హాస్పిటల్ వారు అత్యవసర సేవలు కు, అన్ని రకాల ఆరోగ్య శ్రీ సేవలు, అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని పాలకొండ పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని తెలియజేశారు,

ఎస్పీ దీపిక పట్టణ పీఎస్ ను సందర్శన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక శుక్రవారం 2వ పట్టణ పీఎస్ ను సందర్శించి, స్టేషను ప్రాంగణం, కేసు ప్రాపర్టీ గది, రిసెప్షన్ పరిశీలించారు. స్టేషను రికార్డులు, సిడి ఫైల్స్ తనిఖీ చేసి, సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం, పోలీసు అధికారులు, సిబ్బందితో మమే కమై, వారి ఉద్యోగపరమైన, వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దత్తత ఇచ్చిన వార్డుల్లో సమస్యలు సృష్టించే వ్యక్తులను గుర్తించి, బైండోవర్ చేయాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ కేసులు, ఎక్సైజ్, గంజాయి కేసులు నమోదు చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమస్యలు గుర్తించి, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీల్లో విజయ నగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, 2వ పట్టణ సిఐ ఎన్.హెచ్.వి. విజయ ఆనంద్, ఎసైలు షేక్ శంకర్, రాజేష్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే విమర్శలు

విశాలాంధ్ర-గజపతినగరం : రాజకీయ లబ్ధి కోసమే డాక్టర్ కె ఏ నాయుడు విమర్శలు చేస్తున్నారని శాసనసభ్యులు అప్పల నరసయ్య అన్నారు శుక్రవారం వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిక్కెట్ వస్తాదో రాదో అనే భయంతో చంద్రబాబు దృష్టిలో పడడానికి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు కమిషనర్ తో పాటు పోస్టుల కోసం డాక్టర్ కే ఏ నాయుడు డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు మా నాయకుడు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని రైతుల మనసును దోచుకున్నాము కానీ రైతులను దోచుకోలేదని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రైతును కూడా రాజకీయ లబ్ధి కోసం ఎవరికి టికెట్ ఇస్తారో వేచి చూడాలని ఆయనపై వరద చాలడం సరికాదని వై నాట్ 175 కోసం పనితనం బాగోలేని నాయకులకు మార్చుతున్నారని అన్నారు అందరికీ న్యాయం చేయాలని ఆయన తపన అని అన్నారు చేసిన అవార్కులు చవాకులు మాట్లాడిన సహించేది లేదని మిల్లులకు ధాన్యం ఇప్పటికే 25% అయిందని పండగ నాటికి 75% కొనుగోలు చేస్తామని అందరూ సహకరించాలని అన్నారు ఈ సమావేశంలో జడ్పిటిసి గార తౌడు ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు పార్టీ నాయకులు బెల్లాన త్రినాధ రావు మండల సురేష్ సామంతుల పైడిరాజు కర్రి రాంనాయుడు పాల్గొన్నారు.

అంగన్వాడి సమ్మెకు టిడిపి మాజీ అధ్యక్షులు పెంట తిరుపతిరావు హామీ



విశాలాంధ్ర - మక్కువ: మక్కువ మండలంలో అంగన్వాడి చేపడుతున్నసమ్మెకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వారికి అండగా మద్దతు ఇవ్వడం జరిగింది. శుక్రవారం మక్కువ మండలలో కేంద్రంలోని టీడీపీ మాజీ అధ్యక్షులు పెంట తిరుపతిరావు ఆధ్వర్యంలో 21 పంచాయతీలకు సంబంధించిన నాయకుల కలసి వారికి మద్దతు ఇచ్చి, దీక్షలో కూర్చున్నాము. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, రాష్ట్రంలోని ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని మాట్లాడటం జరిగింది. అంగన్వాడీ కార్యకర్తలకు సం మద్దతు ఉంటుందని హామీ ఇచ్చిరు. కార్యక్రమంలో శంబర, కాశీపట్నం ఎంపీటీసీలు తీళ్ల పోలినాయుడు, కోట శంకరనాయుడు, చొక్కాపు బుచ్చింనాయుడు, కోన సర్పంచి ప్రతనిధి కన్నంనాయుడు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచిలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరవ్వడం జరిగింది.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల నిర్వహణ

విశాలాంధ్ర- సీతానగరం: నియోజక వర్గంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు పార్వతీపురం పట్టణంలో,సీతానగరం మండలంలోని పెదభోగిలి గ్రామంలో టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర ఆద్వర్యంలో నిర్వహించారు. లక్ష్యాలు నెరవేర్చేందుకు టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు దృష్టి సారించాలని సూచించారు.ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోను దేవీచంద్రమౌళి,గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, రౌతు వేణుగోపాలనాయుడు, నారాయణ రావు, సాల హరిగోపాల్, భాను ప్రసాద్,,బుడితి శ్రీను,శ్రీరాములు,సబ్బాన శ్రీను ,గరికయ్య, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

పిజిటి రెండురోజుల శిక్షణాకార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : ఓ కార్యాలయంలో ప్రకృతివ్యవసాయ విధానంద్వారా రైతులు పండించిన పంటలపై రైతులకు ఇచ్చే పిజిటిపై జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రభందకులు పి. షణ్ముఖరాజు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు.జిల్లా ప్రోజెక్టు మేనేజరు పి.షణ్ముఖరాజు మాట్లాడుతూ ఈసర్టిఫికెట్ రైతులవారీగా మరియు గ్రూపుల వారీగా ఇవ్వడం జరుగుతుందన్నారు.పార్టిసిపేట్ గ్యారంటీ సిస్టమ్ సర్టిఫికెట్ చేయించుకుంటే రైతు స్వంతగాతమపంటలను మార్కెట్లో గాని ఇతర ప్రాంతాలలో గానీ అమ్ముకోవచ్చున్నారు. మొదటి సంవత్సరం గ్రీన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, ఐదురెండు సంవత్సరాల వరకు వుంటుందన్నారు. ఆతరువాత బ్లూ కలర్ సర్టిఫికెట్లను ఇవ్వడం జరుగుతుందని,దీన్నిపూర్తిగా ఆర్గానిక్ పంటగా పరిగణిస్తారని ప్రకృతి వ్యవసాయ ప్రభందకులు చెప్పారు.ఈకార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరైన ఏడిఏ శారదా మాట్లాడుతూ ఎటువంటి రసాయనాలు, పురుగు మందుల వాడకుండాఅందరూ పండించేటట్లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో వుండాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ట్రైనర్ ఎస్ ఎఫ్ ఏ వై.తిరుపతిరావు, ఎస్ ఎఫ్ ఏ దేవిప్రసాద్, శ్రీనువాసురావు, శారద, అన్నపూర్ణ, శోభ , మాస్టర్ ట్రైనర్స్, సీఆర్పీలు పాల్గొన్నారు.

విద్యార్థులు నిరంతరం కొత్తవిషయాలను నేర్చుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి పిలుపునిచ్చారు. ఇటీవల నెల్లిమర్ల సెంచూరియన్ లో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లగా శిక్షణ పొందిన నిజామాబాద్ తెలంగాణా మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సొసైటీ విద్యార్థులకు శుక్రవారం వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి సంబంధమైన కొత్త విషయాలను ఎప్పటికపుడు నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల విద్యార్థులు శిక్షణలో నేర్చుకున్న విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎస్.ఆచార్యులు, ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్వి రమణారావు, డీన్ డాక్టర్ సన్నీ డయోల్, డీన్ ప్రొఫెసర్ మురళీ, అనస్తీషియా విభాగాధిపతి కె.వెంకట కళ్యాణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ చైతన్య, డాక్టర్ పుష్పలత, అసోసియేట్ ప్రొఫెసర్ నాగ జోగయ్య, టిమ్రీస్ కో ఆర్డినేటర్ ఎస్.సాయికుమార్ , పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృభూమి సేవలు స్ఫూర్తి దాయకం : భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం జిల్లాలో మాతృభూమి సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చాలా స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు శుక్రవారం సంస్థ కార్యాలయంలో మాతృభూమి సేవా సంఘం 2023 సంవత్సరంలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలతో కుడి సంస్థ కేలెండర్ విడుదల చేసారు అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థ కార్యదర్శి ఇప్పలవలస గోపీ ఆధ్వర్యంలో మాతృభూమి సేవా సంఘం ప్రతి సంవత్సరం దేశ నేతల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి గొప్పతనాలను నేటి తరం యువత కి తెలియచెప్పే ప్రయత్నం చేస్తున్నదని, వివిధ రంగాల్లో ని ప్రముఖులను గుర్తించి వారిని సత్కరించటం, తలసేమియా పిల్లలకి,హెచ్ఐవి బాధితులకు, వివిధ రకాల రోగులకు అవసరం మేరకు రక్తం సేకరించి అందించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు, జిల్లాలో ని స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడంలో మాతృభూమి సేవా సంఘం తో పాటుగా గోపీ నిరంతరం కృషి చేస్తున్నారని,కొనియాడారు,2024 లో మరిన్ని మంచి ప్రాధాన్యత సంతరించుకునే కార్యక్రమాలు నిర్వహించాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను భీశెట్టి కోరారు,ఈ కార్యక్రమంలో ఎన్.వి.ఎస్.బ్లడ్ బ్యాంక్ అధినేత తాడేపల్లి నాగేశ్వరరావు, ఐఆర్డిఎస్ సంస్థ చిక్కాల చిన్నమ్మలు,మానవహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పాండ్రంకి సంతోష్,హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్షుడు సొంగ మనోజ్, విజయ పోజిటివ్ నెట్వర్క్ అధ్యక్షురాలు మజ్జి పద్మావతి,మాతృభూమి సేవాసంఘం ప్రతినిధులు బూరెల పైడినాయుడు,సురేష్,స్పందన దివ్యంగుల సంస్థ అధ్యక్షుడు కందివలస సురేష్,ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు జాగరపు ఈశ్వరప్రసాద్ అమ్మా సేవా సంస్థ నాయకుడు దుక్క శేఖర్ పాల్గొన్నారు,

కుల వృత్తుల వారికి అండగా బిజెపి

విశాలాంధ్ర-గజపతినగరం : కుల వృత్తుల వారికి అండగా బిజెపి ఉంటుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు అన్నారు మండలంలోని పాతబగ్గం పంచాయతీ శివారు ఎరుకులపేటను సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకం ద్వారా రుణాలు అందజేయడం జరుగుతుందని తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు వ్యాధుల సంక్షేమమే బిజెపి ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి మహిళ ప్రోగ్రాం కన్వీనర్ ప్రగడ కళ్యాణి బిజెపి నాయకులు అయ్యంగారి కామేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ వంద సంవత్సరాల కార్యక్రమంలో డోల

విశాలాంధ్ర -విజయ నగరం టౌన్: కాంగ్రెస్ వ్యవస్థను క్రమశిక్షణతో నడపడంలో భాగంగా స్థాపించిన వ్యవస్థ కాంగ్రెస్ సేవాదళ్ కాకినాడలో సేవాదళ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుద్రరాజు,సిడబ్ల్యుసి సభ్యులు పల్లం రాజు తో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డోల శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సేవాదళ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ వ్యవస్థను క్రమశిక్షణలో తీసుకువెళ్లడంలో సేవాదళ్ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు.

నేడు యస్ టి కమిషన్ చైర్మన్ రాక

విశాలాంధ్ర-పాచిపెంట/బెలగాం : రాష్ట్ర షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ డా డివిజి శంకర రావు పాచిపెంట మండలం పి కోనవలసలో జరిగే బాలల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా శని వారం రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమీషన్ చైర్మన డాక్టర్ డి వి జ శంకర్రావు వస్తున్నారు. పి కోనవలస గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో జరుగుతున్న అండర్ 17,19 బాలల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు -2023 - 24 ముగింపు ఉత్సవాల్లో మధ్యాహ్నం 2.30 గంటలకు పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం విజయనగరం వెళతారు.

భూ అక్రమనలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-సీతంపేట: మండలం పులిపుట్టి పంచాయితీ బిల్లమడ రెవెన్యూ గ్రామంలో విశాఖపట్నం చెందిన కాపురస్తుడు వి. వెంకటపతిరాజు తండ్రి గోపాలకృష్ణంరాజు మరియు ముగ్గురు అసామీలకు చెందిన ఏ 73.74 సెంట్లు జరాయితి భూమిపై ఎవరైనా ఆక్రములకు పాల్పడినట్లయితే చట్టపరంగా క్రిమినల్ కేసులు పెట్టబడతాయని, అదేవిధంగా శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని తాసిల్దార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పార్వతీపురం/మక్కువ : అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్క లబ్దిదారునికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మక్కువ మండలం డి. శిర్లాం గ్రామం లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు స్థానికులు మావుడి రంగునాయుడు, జెడ్పిటిసి శ్రీనివాస నాయుడు, సర్పంచ్ కోటేశ్వరరావు, ఎంపిటిసి వాసురెడ్డి అప్పలనాయుడు, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల నుండి అనధికార వసూళ్లు..

పట్టించుకోని అధికార యంత్రాంగం....

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించిన జనసేన నేతలు

విశాలాంధ్ర-భోగాపురం: మండల కేంద్రంలోని పశువైద్య శాలలో వైద్య సేవలు సరిగ్గా అందడం లేదు. ఇదే విషయమై రైతులు ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించని తీరు వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా నిలుస్తోందని, సంబంధిత అధికార యంత్రాంగం స్పందించని తీరు మండలంలోని పాడి రైతులకు శాపంగా మారుతోందని జనసేన నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ పశ వైద్యశాలలో మందుల సరఫరా సరిగ్గా లేదని, రైతులకు మందులు ఇవ్వకుండా బయట కొనుగోలు చేసుకోవాలని పంపుతున్నారని ఆరోపించారు. ఆ ఆసుపత్రిని తమ ఆధీనంలోకి తీసుకొని , రైతుల నుండి అనధికార వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి అన్నారు. అయితే ఈ అక్రమ పర్వాన్ని పాడి రైతులు మండలంలోని జనసేన నేతల తో కలసి పశు వైద్య సహాయ సంచాలకుడు మహపాత్రో దృష్టికి తీసుకెళ్ళి ,తక్షణమే పశు వైద్య సేవలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని డివ మాండ్ చేశారు.దీనికి స్పందించిన సహాయక సంచాలకుడు మాట్లాడుతూ సైతం అన్నివేళలల్లోనూ వైద్యం అందేలా చూస్తానని తెలిపారు.అదేవిధంగా మందులను కూడా రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఇక నుండి రైతులకు ఎటువంటి అవస్థలు పడనవసరం లేదని అన్నారు. ఒక వేళా వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించినా రైతుల నుంచి అనధికార వసూళ్లు చేసినా ఈ సారి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని జనసేన నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు వందనాల రమణ, సీనియర్ నాయకులు బొల్లు త్రినాధ్, మాత నవీన్, బొడ్డ వెంకటేష్, పల్ల రాంబాబు, పల్లంట్ల జగదీష్, గుండు ప్రసాద్ ఇతర పాడి రైతులు పాల్గొన్నారు.

నాయుడువలస, తోటవలసలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ



విశాలాంధ్ర-మక్కువ: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో సన్యాసిరాజుపురం నాయుడువలస తోటవలస గ్రామాలో శుక్రవారం మక్కువ మండలలో సన్యాసి రాజుపురం పంచాయతీలో గల నాయుడు వలస,మరిపి వలస, మరియు తోట వలస గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం మక్కువ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు గారి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యురాలు నియోజక వర్గ ఇన్ ఛార్జ్ శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి పాల్గొని గత తెలుగుదేశం పార్టీ అధికారం లో ఉన్నప్పుడు గిరిజనులకు, హరి జనులకు,బి.సి.లకు, తాడిత,పీడిత ప్రజలకు అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని,వ్యవసాయ రైతులకు అనేక యంత్ర పరికరాలు,గిరిజన యువకులకు ఐ.టి.డి. ఏ.ద్వారా కార్లు , బిందు సేద్య పరికరాలు సబ్సిడీ పై అందించిన ఘనత తెలుగు దేశం పార్టీ దని, ఒక్క అవకాసమని చెప్పి అధికారంలోకి వచ్చిన ఈ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏ ఒక్క అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని అదోగతి పాలుచేసిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి నీ ఓడించి రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన సమయం ఆసన్న మైనదని ఆమె చెప్పడం జరిగింది. రాబోవు శాసన సభ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని గెలిపిస్తే మరలా రాష్ట్రాన్ని, రాష్ట్ర భవిష్యత్తును గాడిలో పెట్టి,అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళి ,యువత, రైతులు, మహిళలు, బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించాలని కోరడం జరిగినది.రాబోవు శాసన సభ ఎన్నికల్లో సాలూరు నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను,తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్య మంత్రి వర్యులు గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారు నియమి0చడం జరిగినది.కావున మీ మక్కువ మండల ఆడపడుచు గా నన్ను ఆశీర్వదించి, ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరడం జరిగినది.నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపిస్తే మక్కువ మండల0లో అధ్వాన స్థితిలో వున్న రహదారులు,సాగు,త్రాగు నీరు ప్రాజెక్ట్ లు, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి అందరికీ అందుబాటులో ఉ0టా నని సభలో చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమం లో చింతల తవీటి నాయుడు ,డాక్టర్ పి.మల్లేశ్వర రావు ,బొంగు వాసుదేవరావు,గొంగాడా భూషణ్ రావు,పెంట సత్యం,బుదిసెట్టీ గౌరీ శంకర్ రావు, రౌతు రామా రావు, మరియు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.